క్లుప్తంగా

రాములోరి కల్యాణానికి గోటి తలంబ్రాలు



గోటితో తలంబ్రాలు సిద్ధం చేస్తున్న భక్తులు

గరిడేపల్లి : ఈ నెల 6న జరగబోయే శ్రీసీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తే పుణ్యఫలం దక్కుతుందని మాజీ జెడ్పీటీసీ, రామాలయం చైర్మన్ పెండెం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో భక్తులు వరి ధాన్యాన్ని గోటితో ఒలిచి బియ్యంగా మార్చారు. కార్యక్రమంలో రాగిరెడ్డి లీల, బండ మంగమ్మ, బొంత నాగమ్మ, ధనమ్మ, సాయమ్మ, మహిళలు పాల్గొన్నారు.

బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహారావు



హుజూర్‌నగర్ : బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హుజూర్‌నగర్‌లోని మాధవరాయినిగూడెంకు చెందిన కొండమీది నరసింహారావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ.. సూర్యాపేటలో జోనల్ కోఆర్డినేటర్ దయాకరన్ మౌర్య అధ్యక్షతన సోమవారం జరిగిన పార్టీ జిల్లా సమీక్ష సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ తనను నియమించి నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లాలో బీఎస్పీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

నల్లబ్యాడ్జీలతో సీపీఎస్ ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న సీపీఎస్ ఉద్యోగులు

కోదాడ : ఏప్రిల్ 1 నుంచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తూ సీపీఎస్ ఉద్యోగులు మంగళవారం కోదాడలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి బడుగుల సైదులు మాట్లాడుతూ.. ఏప్రిల్ 1ని బ్లాక్ డేగా పాటిస్తున్నట్లు తెలిపారు. తాము యూపీఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వాటా సొమ్ము చెల్లింపు లేని పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిరంగి ఏడుకొండలు, కరుణాకర్, జబ్బార్, ఎల్లయ్య, జానకిరామ్, ఉయ్యాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణరంగ కార్మికులకు పని భద్రత కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను

హుజూర్‌నగర్ : నిర్మాణరంగ కార్మికులకు ప్రభుత్వం పని భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ మహాసభలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక చట్టం 1996ను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలం అవుతున్నాయని ఆరోపించారు. అనంతరం నూతన గౌరవ అధ్యక్షుడిగా టి.రాములు, అధ్యక్షుడిగా వై.సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజు, ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ, కోశాధికారిగా రాంబాబు, సహాయ కార్యదర్శిగా నరేష్, సలహాదారులుగా వేణు, జయకృష్ణ, వెంకన్నను ఎన్నుకున్నారు. ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్లు ఐక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న సత్యనారాయణచారి

కోదాడరూరల్ : కార్పెంటర్లు ఐక్యంగా ఉంటూ సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోదాడ కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు రేపూరి సత్యనారాయణచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్పెంటర్ల సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజస్థాన్, తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు తక్కువ రేటుకు పనులు చేస్తుండటంతో స్థానికంగా ఉండే కార్మికులు ఉపాధి కోల్పోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులను కూడా సంఘంలోకి తీసుకొని నిర్ణయించిన ధరలకే పనులు చేసేలా చర్యలు తీసుకుందామన్నారు. కార్మికులు కార్మిక శాఖలో తమ పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను పొందాలన్నారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లేపల్లి శ్రీధర్‌చారి, అడ్లూరి అంజయ్యాచారి, భ్రమరాచారి, ఉపేంద్రచారి, అల్లాభక్షు, సతీష్, రాము, యలమంద, శ్రీనివాసచారి ఉన్నారు.

కట్టలు బలహీనం.. మరమ్మతులు శూన్యం



రామాపురం వద్ద ఇరువైపులా దెబ్బతిన్న సాగర్ ఎడమ కాలువ లైనింగ్



చాకిరాల వద్ద బలహీనంగా ఉన్న కాల్వ కట్ట

- దెబ్బతిన్న సాగర్ ఎడమ కాల్వ లైనింగ్
- పలుచోట్ల కోతకు గురైన కాల్వ
- గత ఏడాది కట్ట తెగి తీవ్ర నష్టం
- పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న రైతులు

నడిగూడెం : మండలంలో సాగర్ ఎడమ కాల్వ కట్టలు ప్రమాదకరంగా మారాయి. కాల్వ లైనింగ్ పలు చోట్ల దెబ్బతిని కుంగిపోయింది. కట్ట పలు చోట్ల కోతకు గురైంది. రామాపురం, చాకిరాల, సిరిపురం, కాగితరామచంద్రాపురం వద్ద కట్ట లైనింగ్ పూర్తిగా దెబ్బతిన్నది. పలు చోట్ల కట్టకు బుంగలు పడ్డాయి. అలాగే బెడ్ లైన్ కూడా దెబ్బతిన్నది. సిరిపురం డీప్‌కట్ వద్ద కూడా లైనింగ్ కొంత దెబ్బతిన్నది. కాల్వకు రైతులు ఏర్పాటు చేసుకున్న మోటార్ల నుంచి నీరు వస్తుండడంతో బుంగలు పడ్డాయి. కృష్ణానగర్ డీప్ కట్ నుంచి రామాపురం, చాకిరాల, సిరిపురం, కాగితరామచంద్రాపురం వరకు సాగర్ ఎడమ కాల్వ ఎడమ వైపు కంపచెట్లమయంగా మారింది. కట్టలపై లోతైన గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రైతుల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అయితే ప్రపంచ బ్యాంకు నిధులతో 2008 నుంచి 2016 వరకు సాగర్ ఎడమ కాల్వ కట్టలకు ఆధునీకరణ పనులు చేపట్టారు. కానీ మునగాల మండల కేంద్రం సమీపం నుంచి కృష్ణానగర్, రామాపురం, చాకిరాల, సిరిపురం, కాగితరామచంద్రాపురం జిల్లా సరిహద్దు వరకు పలు చోట్ల కాల్వ కట్టలు బాగుండడంతో ఆధునీకరణ పనులు చేపట్టలేదు. ప్రస్తుతం ఆయా చోట్లనే కాల్వ కట్టలు బాగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం సాగర్ కాల్వ కట్ట ప్రమాదకరంగా ఉందని, ఎలాంటి ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

గత ఏడాది భారీ గండ్లు..

పాలేరు రిజర్వాయర్ నుంచి వెనుక జలాలు భారీగా సాగర్ కాల్వలోకి రావడంతో గత ఏడాది సెప్టెంబర్‌లో సాగర్ ఎడమ కాల్వ 132, 133 కిలో మీటర్ల వద్ద కాగితరామచంద్రాపురం పరిధిలోని రెండు చోట్ల తెగి భారీగా గండ్లు పడ్డాయి. దీంతో నడిగూడెం, నంతగిరి మండలాలకు చెందిన రైతులతో పాటు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పలు గ్రామాల రైతులకు చెందిన పొలాలలో ఇసుక మేట వేసింది. అనేక మంది రైతుల పొలాలు కొట్టుకుపోయాయి. దీంతో అపారమైన నష్టం వాటిల్లింది. కట్టకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు స్పందించి కాల్వ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

కంపచెట్లు తొలగించాలి



మా పొలాల సమీపంలో ఉన్న సాగర్ ఎడమ కాల్వ కట్టలకు ఇరువైపులా భారీగా కంప చెట్లు పెరిగాయి. దీంతో కట్టలు ఇరుకుగా మారాయి. పొలాల వద్దకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి కంపచెట్లు తొలగించాలి.

– ఎలకా వెంకటరెడ్డి, రైతు, నడిగూడెం

గతేడాది కట్ట తెగి తీవ్ర నష్టం



మా గ్రామం సమీపాన గత ఏడాది సెప్టెంబర్‌లో ఎడమ కాల్వ కట్టకు రెండు భారీ గండ్లు పడ్డాయి. దీంతో రైతులకు నష్టం వాటిల్లింది. అత్యవసరంగా మరమ్మతులు చేశారు. ఇంకా పలు చోట్ల కాల్వ కట్ట ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వం వెంటనే పూర్తిస్థాయిలో కాల్వ కట్టలకు మరమ్మతులు చేపట్టాలి.

– బందారపు మల్లికార్జున్, రైతు, కాగితరామచంద్రాపురం

పనులకు అంచనాలు వేస్తున్నాం

గతంలో మరమ్మతులు చేపట్టని మునగాల 120 కిలో మీటరు నుంచి జిల్లా సరిహద్దులో ఉన్న కాగితరామచంద్రాపురం రంగుల వంతెన 133 కిలో మీటరు వరకు కట్ట మరమ్ముతులకు అంచనాలు వేస్తున్నాం. బుంగలు, లైనింగ్ పడిన చోట, బెడ్‌లైన్ తదితర పనుల కోసం సమగ్రంగా అంచనాలు వేస్తున్నాం. కంపచెట్ల తొలగింపు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైతే వేసవిలో నీటి సరఫరా నిలిపిన తర్వాత వెంటనే కంపచెట్లు తొలగించే పనులు చేపడుతాం.

– రఘు, డీఈ, నీటిపారుదల శాఖ

సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



పూజలో పాల్గొన్న భక్తులు

నేరేడుచర్ల : మండలంలోని మేడారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం వేద పండితులు ఇరువంటి నరేంద్రశర్మ, రేపూరి శివకుమార్‌శర్మ, ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణశర్మ, జున్నాబట్ల కిశోర్ శర్మలు వేద మంత్రాలతో విఘ్నేశ్వర పూజ, హోమం నిర్వహించారు. ముందుగా మంగళవాయిద్యాలు, మేళతాళాలతో స్వామివార్ల విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పానుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాస్‌రావు, కట్ట రామారావు, అరిబండి చినసీతయ్య, అరిబండి భూషయ్య, పారెపల్లి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కట్ట ప్రసాద్, పరమయ్య, మధు, రాకేష్, చినసీతయ్య, నర్సయ్య, సాంబయ్య, సాగర్, అరిబండి సురేష్, రాచకొండ శ్రీనివాస్‌రావు, తదితరులు ఉన్నారు.

సహకార సంఘంలో అవినీతిపై విచారణ జరపాలి

మునగాల : మండలంలోని తాడువాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవినీతిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు రుణాలను సకాలంలో చెల్లించి రోజులు పొందినా సంఘం బ్యాంకు ఖాతాలో జమ కాకపోవడంతో విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. అవినీతికి పాల్పడిన ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేశారని, కానీ పూర్తిస్థాయిలో విచారించకుండా వదిలేశారని ఆరోపించారు. సంఘం డైరెక్టర్లు వీరబోయిన వెంకన్న, వెంకటరెడ్డి, గండు వరమ్మ, కొక్కిరేణి సింగిల్ విండో చైర్మన్ చందా చంద్రయ్య, మునగాల సహకార సంఘం మాజీ చైర్మన్ డి.స్టాలిన్‌రెడ్డి, స్వరాజ్యం, వెంకటాద్రి, సుందరయ్య, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సాయం



సరుకులు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

కోదాడ : ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఓ ఆర్యవైశ్య కుటుంబానికి ఆసరాగా నిలిచారు కోదాడకు చెందిన వాసవీ క్లబ్ సభ్యులు. వాసవీ క్లబ్ సభ్యుడైన బెలిదె భరత్‌కుమార్ పెట్టినరోజు సందర్భంగా పట్టణానికి చెందిన పత్తిరత్తయ్య కుటుంబానికి నెల రోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. క్లబ్ చైర్మన్ శేకు శ్రీనివాసరావు, పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, చల్లా విజయశేఖర్, లోకేశ్వరరావు, లక్ష్మీనర్సయ్య, సైదారావు, సతీష్‌బాబు, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి, బెలిదే అశోక్, భాస్కర్, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఘనంగా ఆకుపూజ



గోపాలపురంలో పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి, గోపాలపురంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయాల్లో మంగళవారం ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. బూరుగడ్డ ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్, ఆలయాల ఈఓలు ఎంపి లక్ష్మణరావు, చలపతి, అర్చకులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతి కేసును సీబీఐకి అప్పగించాలి

హుజూర్‌నగర్ : పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని పాస్టర్లు బోయిని ప్రభుదాస్, గొల్లమందల బుజ్జిబాబు కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ మృతి అనుమానాస్పదంగా ఉందని, అధికారులు త్వరగా ఆధారాలు సేకరించాలని కోరారు. పాస్టర్ ఊటుకూరి రాజు, క్రైస్తవ సంఘం నాయకులు కొర్నేలు బాబు, ఇమ్మానియేల్, పల్లె రవికుమార్, కొమ్ము శ్రీను, జీవన్, సామెల్, ఏలియా, ఏసుదాస్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి మృతికి సంతాపం

హుజూర్‌నగర్ : మునగాల ఎంపీఓగా పనిచేస్తున్న ధార శ్రీనివాస్ మృతి పట్ల ఆయన పదో తరగతి మిత్రులు సంతాపం తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆయన మృతదేహంపై పూలమాల వేసి ని వాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించా రు. నివాళులర్పించిన వారిలో ఐఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కె.అనిల్ కు మార్, విజయశంకర్, వెంకట్రావు, నాగరాజు, సా యిబాబా, జగన్, ఆంటోనీ ఉన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

చిలుకూరు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా చిలుకూరు మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున గల శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాదవరపు లక్ష్మయ్య, సభ్యులు కొడారు శ్రీను, చేపూరి గోపయ్య, వెంకటేశ్వర్లు, సమ్మిరెడ్డి, చంద్రయ్య, వీరభద్రం, కాంగ్రెస్ అధ్యక్షుడు సొందుమియా, నరేష్, అర్చకుడు రజనీకాంత్ ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములు విక్రయించొద్దు



గరిడేపల్లి : అరెస్టయిన సీపీఎం నాయకులు

గరిడేపల్లి : హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని విక్రయించొద్దని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. హెచ్‌సీయూ భూములు వేలం వేయొద్దని డిమాండ్ చేస్తూ సీపీఎం రాష్ట్ర కమిటీ నిరసనకు పిలుపునివ్వడంతో హైదరాబాద్ వెళ్లకుండా మంగళవారం పోలీసులు గరిడేపల్లిలో సీపీఎం నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, శ్రీనివాస్, సుధాకర్ ఉన్నారు.

సీపీఎం నాయకుల ముందస్తు అరెస్టు

పాలకవీడు : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం రాష్ట్ర కమిటీ మంగళవారం యూనివర్సిటీ ఎదుట ధర్నాకు పిలుపునివ్వడంతో హైదరాబాద్ తరలివెళ్లకుండా పాలకవీడు మండలానికి చెందిన సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో పార్టీ మండల కార్యదర్శి అనంతప్రకాష్ మట్టేష్, సైదులు, మట్టయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల వేలంపై ఆందోళనలో భాగంగా హైదరాబాద్ వెళ్లనున్న సీఐటీయూ నాయకులను పోలీసులు మంగళవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై వదలిపెట్టారు. అరెస్టయిన వారిలో నాయకులు శీలం శ్రీను, పి.నాగేశ్వరావు, టి.వెంకన్న, అర్జున్‌రావు తదితరులు ఉన్నారు.

రహదారులే కల్లాలుగా..!



హుజూర్‌నగర్ శివారులో సర్వీస్ రోడ్డుపై ఆరబోసిన ధాన్యం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలో వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపైనే ఆరబోస్తున్నారు. హుజూర్‌నగర్, గోపాలపురం, బూరుగడ్డ గ్రామాలకు చెందిన రైతులకు కల్లాలు లేవు. దీంతో గోపాలపురం శివారులో గల హుజూర్‌నగర్–మిర్యాలగూడ హైవే పక్కన సర్వీస్ రోడ్డు, ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సర్వీస్ రోడ్లపై రైతులు ధాన్యాన్ని ఆరబోస్తున్నారు. దీంతో రాత్రి సమయంలో ధాన్యం రాశులు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కావున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



గోపాలపురం వద్ద సర్వీస్ రోడ్డుపై..

సన్నబియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడ : సన్నబియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని 13వ వార్డులో గల రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేషన్ డీలర్లు పేదలకు సన్న బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని, బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, డాక్టర్ బ్రహ్మం, కేవీఎన్ ప్రసాద్, సూర్యానారాయణ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అనంతగిరి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని అమీనాబాద్‌లో గల రేషన్ దుకాణంలో ఆయన సన్నబియ్యం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 23 రేషన్ దుకాణాల్లో ప్రతినెల సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాగా, మండల వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో అధికారులు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ అధికారులు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఆర్ఐ వెంకట నగేష్, లక్ష్మారెడ్డి, రాము, లింగం, డీలర్లు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, గునుకుల గోపాల్‌రెడ్డి, రవినాయక్, బాబునాయక్ పాల్గొన్నారు.

లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

మఠంపల్లి : సన్నబియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మంగా రాథోడ్ కోరారు. మంగళవారం మండలంలోని భీల్యానాయక్‌తండాకు ఆమె గిరిజన మహిళల సంప్రదాయ దుస్తుల్లో వెళ్లి రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. అదే విధంగా యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, చౌటపల్లి, మఠంపల్లి, పెదవీడు, రఘునాథపాలెం, అల్లీపురం, మట్టపల్లి, బక్కమంతులగూడెంతో పాటు గిరిజన తండాలలో గల రేషన్ దుకాణాల్లో ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, నాయకులు బియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, ఆదూరి కిషోర్‌రెడ్డి, బచ్చలకూరి బాబు, నవీన్‌నాయక్, భాస్కర్‌నాయక్, సక్రునాయక్, గురువయ్య, ఆదినారాయణరెడ్డి, సైదిరెడ్డి, నరసింహారెడ్డి, అరుణాసైదులు, రామి రెడ్డి జమీల్, సీతారామయ్య, హఫీజ్‌ఖాన్, పుల్లారెడ్డి, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సన్నబియ్యం అందించడమే లక్ష్యం

హుజూర్‌నగర్‌రూరల్ : పేదలకు సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని బూరుగడ్డ, లక్కవరం, శ్రీనివాసపురం తదితర గ్రామాల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

చిలుకూరు : మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీని తహసీల్దార్ ధ్రువకుమార్ మంగళవారం ప్రారంభించారు. ముందుగా బియ్యం స్టాక్‌ను, కాంటాలను ఆమె తనిఖీ చేశారు.



కోదాడ : సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

మండల వ్యాప్తంగా గల రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీల చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీని మంగళవారం కోదాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణల్లో పచ్చని తోరణాలు కట్టి లబ్ధిదారులకు స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి, మాజీ జెడ్పీటీసీ కిన్నెర నాగయ్య, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కోదాడ మండలంలో..

కోదాడరూరల్ : మండల వ్యాప్తంగా రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీని మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, అమరనాయిని వెంకటేశ్వరరావు, మందలపు శేషు, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి, ఎండి.రఫి, సైదులు, వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్లు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో ఉచిత సన్నబియ్యం పంపిణీని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

చింతలపాలెం మండలంలోని రేషన్ షాపులలో మంగళవారం సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. రేషన్ కార్డుదారులకు బియ్యం అందజేశారు. అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం.. సన్నబియ్యం పథకం

మేళ్లచెరువు : పేదలకు సన్న బియ్యం పథకం వరం లాంటిదని తహసీల్దార్ జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు యర్రగట్టుతండా, రాఘవాపురం గ్రామాల్లో గ చౌకధరల దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఐ మోసిన్ బాబా, కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు సుధాకర్ నాయక్, బుర్రా శంభయ్య, శాగంరెడ్డి గోవిందరెడ్డి, రామచంద్రరావు, లచ్చయ్య, వీరబాబు, శంకర్‌రెడ్డి, శంభిరెడ్డి, కార్డుదారులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న డీటీ రాజశేఖర్, మాజీ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి

గరిడేపల్లి మండలంలో..

గరిడేపల్లి : మండలంలో సన్నబియ్యం పంపిణీని అధికారులు, కాంగ్రెస్ నాయకులు మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కవిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని 7వ రేషన్ షాపు, మండలంలోని 9వ షాపులలో సన్న బియ్యం పంపిణీని తహసీల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మాజీ వైస్ చైర్‌పర్సన్ అలక సరితసైదిరెడ్డి, నాగయ్య, సుగుణమ్మ, బాషా, సాయి, తాళ్ల సురేష్‌రెడ్డి, శ్రీను, సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు కృష్ణమూర్తి, పాండు, మారయ్య, రామకృష్ణ, ఇస్తియాక్, ఖలీం, వీరబాబు, సికిందర్, ఉదయ్, కోటేశ్వర్‌రావు, సైదులు ఉన్నారు.

మునగాల మండలంలో..

మునగాల : మండల కేంద్రంలోని నాల్గవ రేషన్ దుకాణంలో మంగళవారం తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఆకుపాములలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు ప్రారంభించగా, ముకుందాపురంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కొప్పుల జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, మాతంగి బసవయ్య, ఉప్పుల జానకిరెడ్డి, గంధం సైదులు, వీనేపల్లి వీరబాబు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కాసర్ల శ్రీనివాస్, కాలే సామియేలు, ఓరుగంటి రవి, కీత రమేష్, జల్లా వెంకటేశ్వర్లు, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, దేవినేని రవి, కొమ్ము ఈదారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయి, సీపీఎం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, కార్యదర్శులు, రేషన్ డీలర్లు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రేషన్‌డీలర్లు సమయపాలన పాటించాలి

మోతె : మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో తహశీల్దార్ శ్రీకాంత్ మంగళవారం సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ డీలర్లు సమయపాలన పాటించి లబ్ధిదారులకు సన్న బియ్యం అందించాలన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ లావణ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు విక్రమ్, రేషన్ డీలర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



మఠంపల్లి : సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మంగా రాథోడ్



నేరేడుచర్లలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న అధికారులు, తదితరులు



మేళ్లచెరువు : రాఘవాపురంలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న తహసీల్దార్ జ్యోతి